ప్రకాశం జిల్లా తేది:22.02.2024

రేపు ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు

బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు

బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి: జిల్లా ఎస్పీ గారు

నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న లే ఔట్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 23న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు ఒంగోలు,యన్.అగ్రహారం రానున్న నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ గారు బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో యన్.అగ్రహారంలో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు.

ముఖ్యమంత్రి గారి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్పీ గారు బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని,హెలిప్యాడ్ నుండి సభా వేదిక ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో ఉండే అధికారులు మరియు సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్,సభా ప్రాంగణం, గ్యాలరీలు, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి గారి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు.

బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. సీఎం కాన్వాయ్ మార్గంలో ఏర్పాటుచేసిన బ్యారికేడ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం ముఖ్యమంత్రి గారు కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ గారు

 జిల్లా ఎస్పీ గారు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి సభా వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం గారు కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు.

ముఖ్యమంత్రి గారు కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి గారి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి గారి జిల్లా పర్యటనకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ బందోబస్త్ నిమిత్తం 3 ఎఎస్పీలు, 16  డిఎస్పీలు, 50 సిఐలు/ఆర్ఐలు, 113 ఎస్సైలు, 292 ఎఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్ళు, 745 కానిస్టేబుళ్ళు, 119 ఉమన్ కానిస్టేబుళ్ళు/హోమ్ గార్డ్స్, 275 మంది హొంగార్డులు, RSI/ARSI/ANS/ARHC/ARPC మొత్తం 1669 మంది మరియు 20 స్పెషల్ పార్టీస్ మొత్తం1700 మందిని  కేటాయించామని ఎస్పీ గారు తెలిపారు.









